"గురూ ... ! ఓ పదుంటే సర్దు, రేప్పొద్దున్న ఇచ్చేస్తాను."

"లేవు"

"సరేలే." అంటూ వెళ్లిపోయాడు చిదంబరం.

"ఈ మనిషింతే. ఇక బాగుపడడు 'తనకు దూర దొంకలేదు; మెడకో డోలన్నట్టు' అన్నీ తన నెత్తిమీద వేసుకుని తిరుగుతాడు." భూషణం మనసులో అనుకోడమే కాదు, బైటిక్కూడా అనేశాడు.

"ఎవరు గురూ ... ?" అప్పుడే సీట్లోకి వచ్చిన నాగరాజు అడిగాడు.

"ఇంకెవరు, మన చిదంబరం గాడే! ఓ పదుంటే సర్దు గురూ...!అంటూ వచ్చాడు"

"పాపం నిజంగా అవసరం ఉండే వచ్చాడేమోరా ?"

"అవసరమా, వాడి బొందా? 'బాబూ సాయం చెయ్యరా' అంటూ ఏ పోతురాజో, ఏ అప్పలస్వామో .. ఏ మస్తాన్ గాడో చెయ్యి జాపి ఉంటారు. వాళ్లకో అభయ హస్తం పడేసి, మరో ముష్టి చెయ్యి మనవైపు విసిరాడు"

"అయితే భూషణం ... ! ఒకడ్ని ఆదుకోవాలంటే తను పదిమంది దగ్గర యాచించకూడదు అని వాడికి స్ఫురించదంటావా ? "

"ఆలోచనా, పాడా ! అప్పుంటే ఏ నాడో బాగుపడేవాడోయ్ నాగరాజా ! అయినా ఒక్క మాట చెబుతా, విను ; పిడు బ్రతికేది ముష్టి బ్రతుకే అయినా..., 'ధర్మదాతా,

"అదికాదు సార్ !"

"ఏదికాదు ? చూడు చిదంబరం ! మానవసేవా అంటూ అనాధ శరణాలయాల చుట్టూ మాధవసేవా అంటూ గుళ్లూ గోపురాల చుట్టూ, జంతుసేవా అంటూ గొడ్ల శాలల చుట్టూ తిరిగితే...ఉన్నది ఊడ గొట్టుకోవడమే గానీ, కానీకూడ కిట్టదయ్యా వాటివల్ల ! ఏదో ఒకరోజు వెళ్ళావంటే

# చిదంబరం

మానస



"ఏదో అఘోరించు. ముందు వెళ్లి ఆ ఫైల్సన్నీ డిస్పోస్ చెయ్యి...!"

* * *

"గురూ...కామేశ్వర్రావ్ ! ఓ పదుంటే ఇస్తావా ? జీతాలకి ఇచ్చేస్తాను."

"చూడు బాబ్జీ... ! డబ్బులుంటే చూడాలి. లేకపోతే మానెయ్యాలి. అందరూ ఎగబడు తున్నారని మనమూ ఎగబడితే, పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు అవుతుంది. డ్యాన్స్ ప్రోగ్రాం చూడు. కాదనను. చూస్తున్నంతసేపూ ఆనందంగానూ,హాయిగానే ఉంటుంది. కానీ అప్పుచేసి చూస్తే... ఆ అప్పు తీర్చాల్సొచ్చినప్పుడు బాధుంటుందే, దానిముందు, ఈ డ్యాన్స్ ప్రోగ్రాం తాలూకూ ఆనందం, హాయీ అంతా దిగదుడుపే గురూ ! ఆ బాధ భరించలేవు. ఏమంటావు ? అయితే ఒక్కమాట : సుబ్బారావుగాడు టిక్కట్టుకొని ఊరెళ్లిపోయాడు. ఆ టిక్కెట్ నాదగ్గరుంది. నువ్వు కావాలంటే చెప్పు; ఎనిమిది రూపాయల కిచ్చేస్తాను."

"టిక్కెట్ కోసం కాదు గురూ... మన మస్తాన్ 'చాలా జరూరీ సాబ్,' ఓ ఐదిప్పించరా' అని దీనంగా అడిగాడు. పాపం ఏం కష్టంలో ఉన్నాడో, అందుకని."

"చూడు చిదంబరం...! కష్టాలు మనుషులకి కాకపోతే, మానులకే,దున్నపోతులకీ గోడలకీ వస్తాయా !

కష్టాల్లో ఉన్నవాళ్ళని జాలిపడి ఆదుకోవడం మానవ ధర్మమేగాని... జాలికీ, మొహ మాటానికీ లొంగి

ఏదో రాసుకోడంలో మునిగిపోయాడు.

"ఇవాళరాత్రి నీకేదైనా ప్రోగ్రాంఉందా?"

'ఉంది. దేవుడెదురైనా ఎప్పాయింట్ మెంట్ఇచ్చేది లేదివాళ.ఎన్నాళ్ళనుంచో ఎదురు చూసిన డాన్స్ ప్రోగ్రాంకి వెళ్ళితీరాలి."

"సరేలే" వస్తాను.

చిదంబరం వెళ్ళిపోయాడు.

వెళ్ళిపోతున్న చిదంబరాన్ని చూస్తూ "చేతిలో కానీ లేకపోయినా కోరికలకేం లోటు లేదు. సుబ్బలక్ష్మి పాడిన త్యాగరాజు కీర్తన లంటే చెవులు కోసుకుంటాడుట. ద్వారం వారి వైలెను వింటుంటే భోజనమే లక్కర్లేదుట. పాతసినిమాల్లో పాటలు వింటుంటే ఎంత హాయిగా ఉంటుందో చెప్పలేడుట . దొరకగా దొరకగా వీడికి నా పేపురికార్డరే దొరికింది."

— 'నీకివాళేదైనా ప్రోగ్రాం ఉందా గురూ' అన్నప్పుడు పొరపాటున 'లేదు' అన్నానంటే, అయితే ఇవాళ రాత్రి నేను వస్తాను. హాయిగా టేపురికార్డరు పెట్టుకుందాం అంటూ బోరేస్తాడు అవకాశం దొరికినప్పుడల్లా !

అంత టేపురికార్డరంటే ముచ్చట పడే వాడు ఓ వెయ్యి పారేసి కొనుక్కోవచ్చుగా ! అహా ఆపని మాత్రం చెయ్యడు!" తన సహజ ధోరణిలో భూషణం నాగరాజు నుద్దేశించి చెబుతూ ప్రక్కకి తిరిగి చూశాడు.

నాగరాజు సీట్లో లేడు.

"సాబ్ ఓ ఐదుంటే ఇప్పించరూ !"

"లేవు" అని అనడమేకాదు; భూషణం మండిపడ్డాడుకూడా !

"చాలా జరూరీ సాబ్... ఫస్ట్తారీఖ్కి చ్చేస్తాను."

"లేవని చెబితే వినాలి మస్తాన్ భాయ్ ! ఇందాక చిదంబరంవచ్చి అడిగితేనే లేవన్నాను. ఉంటే ఇవ్వనూ...?"

శిబి చక్రవర్తి 'అనిపించుకోవాలను కుంటాడు. అదే వాళ్ళకుంట...!''

''మువ్వేమైనా చెప్పగురూ...! చిదంబరం అంటే పరమ జాలి నాకు. . వాడేదో కష్టాల్లో ఉండో ... లేక మరొకడి కష్టం తీర్చడానికో నిన్ను మస్కెట్టి ఉంటాడు. అది వేరే విషయం ..! మా మూలుగా ఆలోచించు : వాడు లేందే ఏ పనైనా జరుగు తుందా...?''

ఆఫీసులో ఎవడికైనా పంచదార కోటా కావాలంటే వాడే! బియ్యానికి పర్మిట్లు తేవాలంటే వాడే! ఎవడికైనా కొంప వెతికి పెట్టాలంటే వాడే! కాలేజీలో సీట్లు సంపా దించాలంటే వాడే! ఆఫీసులో ఎవళ్ళైనా పమర్థించాలంటే వాడే! ఎవడు చేసిన వార పాటుకైనా, తప్పుకైనా ఆఫీసరు చేత చివాట్లు తినాలంటే వాడే! అస్పత్రుల చుట్టూ తిరగాలంటే వాడే! పై నుంచి ఏ గాడిదకొడుకైనా దిగుతున్నాడంటే, స్టేషన్ దగ్గర కావలాగా కూడా వాడే! దీనికీ దానికీ అంటూ ప్రత్యేకత ఎందుకు ? అన్నింటికీ వాడే కావాలి...! మళ్ళీ వాడంటేనే కదూ మంట అందరికీ''

''కొందరి జీవితాలు అంతే నాగరాజా! ఉయ్ కాంట్ హెల్ప్‌దెమ్ !''

* * *

''సార్ ! ఇవాళ కొంచెం త్వరగా...''

''వెళ్ళిపోవాలి. అంతేకదూ...!''

''అవునుసార్ ! కొంచెం పనుంది.''

''ఏ రోజయ్యా చిదంబరం, నీకు పని లేనిది ? అడగడానికైనా సిగ్గుండాలయ్యా ! ఓ ప్రక్కన మార్చి నెలాఖరు వచ్చేస్తోంది. పని చెయ్యకుండా ఉన్న బిల్లులన్నీ పెండింగ్‌లో ఉండిపోయాయి. మధ్యలో నీకు పనేమున్నా...? పెళ్ళేడు''

అర్థం కేంది. కానీ రోజూ పోవాలనుకుంటే ఇక్కడ ఆఫీసు పని ఎవడు చేస్తాడయ్యా ? ఆ మాత్రం జ్ఞానం ఉండద్దా ?''

'అదికాదుసార్! ఇవాళ తొమ్మిదింటికి...'

''తొమ్మిదింటికేనయ్యా ఆనాదిలో డ్యాన్స్ ప్రోగ్రామ్...''

''సార్ మీరు కూడా వెళ్తున్నారా ప్రోగ్రామ్‌కి?''

''వెళ్ళనయ్యా, పదేసి రూపాయలు పెట్టి టిక్కట్లు కొన్నందుకు? నేనూ, మా ఆవిడా— ఇద్దరం వెళ్తున్నాం ... ! ఊఁ ఊఁ ఇంకా నిలబడటం దేనికి ? అంత నువ్వు వెళ్ళాలను కుంటే తొందరగా పని తెముల్చుకుని ఏ ఎని మిదింటికో పోరాదూ ?''

''అలాగేసార్ ! ఎనిమిదింటి లోపే పని పూర్తిచేసుకుని వెళ్తాను.''

మాటానికీ, మంచితనానికీ తట్టుకోలేనిది మనీపర్సబ్బాయ్! వెళ్ళిరా !''

''ఎరేలే వెళ్తామూగా?... నువ్వు డాన్స్ ప్రోగ్రామ్‌కి వెళ్తున్నావా ?''

''పదిహేనుకో ఇరవైకో మంచిచేరంవస్తే ఈ టిక్కెట్టు అటుట్టటానికైనా ... ఎవడూ దొరక్కపోతే, వేస్ట్ చెయ్యకుండా నేనే చూడ్డానికైనా...; దేనికైనాసరే తొమ్మి దింటికి నేను అక్కడ వెళ్ళాల్సిన అవసరం ఉంది బాబ్జీ...!''


''అలాగా! అయితే, వస్తాను గురూ...!''

''నీదే ఆలస్యం...!''

* * *

''భూషణం...!''

''భూషణం తలెత్తి ఏవిటి అన్నట్టు చిదంబరాన్ని వినుగ్గా చూసి, తలదించుకున్నా




''చిదంబరం సాబ్ మీదగ్గరకి వచ్చారా సాబ్ ! పాపం నాస్తుదించే అడిగుంటారు తమర్ని. మాఫ్‌కీజియే ! వస్తాసాబ్ !'' అంటూ వెళ్ళిపోయిన మస్తాన్ ఓ పదినిమి షాలు అగి డ్యూటీదిగి ఇంటికి వెళ్ళిపోతూ భూషణం దగ్గరకువచ్చి, 'సాబ్, తమకు పిక్నైతే రండి సాబ్ ! ఇవాళ రాత్రి తొమ్మి దింటికి వెంకటేశ్వరుడి గుళ్ళో చిదంబరం సాబ్‌కి పెళ్ళి —

ఈ సంగతి నాకు ఐదింటికే తెలిసింది. ఏన్నోసార్లు నన్ను కాపాడిన సాబ్‌కి ఏదైనా ఇద్దామని అనుకునికూడా, పైసాలేక 'సాబ్'నే అడిగాను ఓ ఐదు రూపాయల అప్పు. 'లేదని' చెప్పడానికి చాలా 'ఇదైపోయాడు' చిదంబరం సాబ్''అని చెప్పి ఆఫీసు ఎదురుగా ఆగినబస్సు ఎక్కడానికి వడి వడిగానడిచేసరికి ...

''...ఏ వం న్నా వ్, చిదంబరం పెళ్ళా ? మస్తాన్ భాయ్, ఆగాగు—! ఇది నీదగ్గ రుంచు'' అంటూ జేబులోంచి కొన్ని నోట్లు తీస్తూ మస్తాన్ వెనకాలపడ్డాడు భూషణం!

ఆవేళ రాత్రి గుళ్ళో బ్రహ్మాండమైన వెంక టేశ్వరుడి కల్యాణంతోపాటు... అనాథలై ప్రేమసమాజం ఊతతో జీవితాన్ని సాగిస్తున్న మరి పదిమంది పేద కన్యలకి ఒకానొక ధర్మ దాత అతి నిరాడంబరంగా కన్యాదానం చేయ బోతున్నాడనీ...అందులో తానొక దానగ్రహీత అవబోతున్నాడనీ... వీలుంటే తప్పక దయ చెయ్యవలసిందనీ...చిదంబరం కనీసం ఆహ్వా నించడానికి కూడా అవకాశం ఇవ్వని అతని సహోద్యోగులంతా, ఎవరు పిలిచారనో తెలీదు; ఒక్కళ్ళు కూడా మిస్ కొట్టకుండా ఎటెండ య్యారు ఆ పెళ్ళికి. దగ్గరుండి జరిపించారు పెళ్ళి తతంగమంతా...!

పెళ్ళి ప్రసాదాలు పంచి పెట్టారు.